## క్లుప్తంగా

### సర్వేపై అభ్యంతరాలు తెలియజేయండి


మాట్లాడుతున్న ఆర్వో జయదేవి

నరసన్నపేట: ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో భాగంగా చేపట్టిన ఇంటింటా సర్వే ప్రక్రియ విజయవంతంగా నియోజకవర్గంలో జరిగిందని నరసన్నపేట రిటర్నింగ్ అధికారి జయదేవి చెప్పారు. అయితే ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీల నాయకులు తెలియజేయాలని కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ల జాబితాపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. నెల రోజుల పాటు జరిగిన ఇంటింటి సర్వేని వివరించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేయడం జరిగిందన్నారు. అభ్యంతరాలు ఉంటే త్వరగా చెప్పాలని విజ్ఞప్తి చేశారు. బీఎల్ఏలు, బీఎల్ఓలతో రెండుసార్లు గ్రామాల్లో సమావేశాలు సైతం ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో తహసీల్దార్లు శ్రీరాములు, సత్యం, హనుమంతురావు, సింహాచలం, డీటీ శరత్, వైఎస్సార్‌సీపీ, టీడీపీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

### గిరిజన ఐక్యవేదిక అధ్యక్షుడుగా గోపాలరావు


గోపాలరావును అభినందిస్తున్న సంఘం నాయకులు

సారవకోట: పాతపట్నం మండలం గిరిజన ఐక్యవేదిక సంఘ అధ్యక్ష ఎన్నిక సారవకోట మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. బి.గోపాలరావును అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక ప్రక్రియకు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జువాడ సోమేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు బోయిన శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి లక్ష్మీనారాయణ, సారవకోట మండల అధ్యక్షుడు జన్ని రామారావు హాజరయ్యారు.

### తప్పులు సవరించాలి


సమస్యను వివరిస్తున్న రైతులు

సరుబుజ్జిలి: రొట్టవలస పంచాయతీ అవతరాబాద్ రెవెన్యూ పరిధిలో భూముల రీసర్వేలో జరిగిన తప్పులను సవరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు, రొట్టవలస సర్పంచ్ మూడడ్ల భద్రమ్మ కోరారు. ఈ సమస్యపై స్థానిక రైతులతో కలిసి శుక్రవారం మాట్లాడారు. సర్వేనంబర్ ఒకటి నుంచి 50 వరకు గల భూముల్లో సుమారు 70 ఎకరాల వివరాలు స్థానిక వీఆర్వో, సర్వేయర్ కచ్చితంగా పనిచేయక ఒకే ఎల్‌పీఎమ్ నంబర్‌గా నమోదు చేశారన్నారు. విస్తీర్ణం, సర్వే, ఖాతానంబర్లు కూడా పుస్తకాల్లో తప్పుడుగా నమోదయినట్లు తెలిపారు. దీనివలన రైతులు తమభూముల అమ్మకాలు, కొనుగోలు చేయలేకపోతున్నారని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ విషయాన్ని జిల్లా సర్వే ల్యాండ్స్ రికార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.విజయ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా భూసర్వేలో ఎటువంటి తప్పులు జరిగినా వెంటనే స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి దరఖాస్తులు చేసుకొని తప్పులు సవరించుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో చేసేది ఏమీలేదన్నారు.

### ఘనంగా నూకాంబికాదేవి వార్షికోత్సవం


పూజలందుకుంటున్న అమ్మవారు

నరసన్నపేట: స్థానిక పెద్దపేట సమీపంలోని నూకాంబికా దేవి ఆలయ 20వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మహిళలు అభిషేకాలు చేశారు. పసుపు నీళ్లతో ముర్రాటలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. సుమారు ఆరు వేల మందికి అన్నదానం చేశారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాతపట్నం: పాతపట్నం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, మార్పిడి కారణంగా శనివారం సరఫరాను నిలిపి వేస్తున్నట్టు ఈఈ వీపీ రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాతపట్నం, కొరసవాడ, బూరగాం, కాగువాడ, చంగుడి, సరాలి, తిడ్డిమి, రంకిని, గోపాలపురం, బోరుబద్ర, బగడల, గురండి తదితర గ్రామాలకు కరెంటు ఉండదని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి పూజలు

శ్రావణ మాసంలో అత్యంత విశేషమైన రోజుగా భావించే శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి పూజలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు వెళ్లి సామూహిక వ్రతాలు చేశారు. అలాగే ఇళ్లల్లో కూడా శ్రావణలక్ష్మి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల్లో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. కలశలతో శోభయాత్ర చేశారు.


కొత్తూరులో సామూహిక వ్రతాలు చేస్తున్న మహిళలు


సారవకోట: శోభయాత్రలో మహిళలు


బూర్జ: పూజలందుకున్న అమ్మవారు


సారవకోట: గొర్రిబంద సంతోషిమాత ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు


నరసన్నపేట: గీతా మందిరంలో పూజలు చేస్తున్న మహిళలు


జలుమూరు: శ్రీముఖలింగంలో పూజలు అందుకుంటున్న వారాహి అమ్మవారు


హిరమండలం: పెద్దకోరాడలో పూజలందుకుంటున్న నీలమణి దుర్గ అమ్మవారు


నరసన్నపేట: ఉమా సోమేశ్వర ఆలయంలో పార్వతీమాతను 116 చీరలతో అలంకరించిన దృశ్యం


పాతపట్నం: నీలమణి దుర్గ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


కొత్తూరు: గూనబద్రలో వన మహాలక్ష్మిని దర్శించుకుంటున్న భక్తులు


జలుమూరు: శ్రీముఖలింగంలో పూజలు చేస్తున్న భక్తులు


హిరమండలం: చిన్నకోరాడలో ఆంజనేయ స్వామి ఆలయంలో గాయత్రీదేవికి పూజలు

## కృష్ణదాస్‌కు అభినందనల వెల్లువ


కృష్ణదాస్‌ను అభినందిస్తున్న అభిమానులు

నరసన్నపేట/పొలాకి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడుగా రెండోసారి నియమితులైన నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. దాసన్న సారథ్యంలో పార్టీ మరింతగా బలపడుతోందని, రానున్న ఎన్నికల్లో జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. మబగాంలోని స్వగృహానికి పలువురు నాయకులు, అభిమానులు శుక్రవారం తరలివెళ్లి కృష్ణదాస్‌కు అభినందలు తెలియజేశారు. అభినందలు తెలిపిన వారిలో పొందర కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజాపు అప్పన్న, నరసన్నపేట మేజరు పంచాయతీ సీనియర్ వార్డు సభ్యులు కేసీహెచ్‌బీ గుప్త, జేసీఎస్ మండల కన్వీనర్ సురంగి నర్సింగరావు, అటవీ శాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, పాగోడు సర్పంచ్ దోమ మన్మథరావు, కోమర్తి నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కనపల శేఖరరావు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు తోట భార్గవ్, కనపల అరవింద్, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు మధు, రామచంద్రరావు ఉన్నారు. కృష్ణదాస్‌కు మిఠాయిలు తినిపించడంతోపాటు దుశ్శాలువలతో సత్కరించారు.

## జోరు వానలో.. ఇంటింటికీ..

- దళ్లిపేటలో 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించిన స్పీకర్ తమ్మినేని


వర్షంలోనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: జోరు వానలో కూడా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు స్పీకర్ తమ్మినేని సీతారాం. దళ్లిపేట గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను తెలియజేడంతోపాటు చేకూరిన లబ్ధిని వివరించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను చేరువ చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. పథకాల కోసం ఎవరికి ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని కలిసే అవకాశం ప్రభుత్వం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు కాలువలు, రోడ్లు కావాలని కోరగా ఏర్పాటు చేస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, కిల్లి నాగేశ్వరరావు, సర్పంచ్ కంబాల నీలవేణి, కంబాల సూర్యారావు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం

- ఏఎస్పీ విఠలేశ్వరరావు


రికార్డులు పరిశీలిస్తున్న విఠలేశ్వరరావు

బూర్జ: పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని శ్రీకాకుళం ఏఎస్పీ (క్రైమ్) టి.పి.విఠలేశ్వరరావు అన్నారు. బూర్జ పోలీసు స్టేషన్‌ను శుక్రవారం సందర్శించి రికార్డుల నిర్వహణ, ఫైళ్లను పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై ఆరాతీశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అర్జీదారులు, ప్రజలతో సన్నిహితంగా మెలగాలన్నారు. స్టేషన్ పరిధిలో క్రైమ్ రేటు తగ్గడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసు స్టేషన్‌తోపాటు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానిక ఎస్సై బి.అశోక్‌బాబు, సిబ్బంది ఉన్నారు.

### వైఎస్సార్‌సీపీకి రుణపడి ఉంటా

ఎల్.ఎన్.పేట: జీవితాంతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటానని ఆ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమితులైన బూర్లె శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే రెడ్డి శాంతికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

### లోతుగెడ్డకు పదవిపై హర్షం

కొత్తూరు: వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారిగా కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాద్ నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆయనకు తగిన గుర్తింపు లభించిందని పార్టీ నాయకులు రేగేటి కన్నయ్యస్వామి, లోతుగెడ్డ శ్రీరామ ధూతం, కోవిలాపు సంజీవరావులు అన్నారు. కొత్తూరులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడారు.

### నేడు అందవరంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

జలుమూరు: అందవరం, రామకృష్ణాపురం గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శనివారం ఉదయం నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ వాన గోపి శుక్రవారం తెలిపారు. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నేతృత్వంలో జరగనున్న కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలి కోరారు.

## డిసెంబర్ నాటికి రోడ్లన్నీ నిర్మాణం


రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి ధర్మాన

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరంలోని అరసవల్లి మిల్లు జంక్షన్ నుంచి 80 అడుగుల రోడ్డు మీదుగా వాంబేకాలనీ వరకు రహదారి నిర్మాణ పనులకు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పట్టణంలోని అన్ని రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. డిసెంబర్ నాటికి ప్రతిపాదనలో ఉన్న అన్ని రహదారుల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. ప్రధాన రహదారుల్లో సీసీరోడ్లు వేయాలని నిర్ణయించామన్నారు. గుంతలు లేకుండా అన్ని రోడ్లు అందుబాటులోకి వచ్చి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. నిర్మాణం పూర్తయ్యాక తానే స్వయంగా నిర్మాణాన్ని, నాణ్యతా తీరును పరిశీలిస్తానన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేషు, కళింగ కోమటి, కాపు కార్పొరేషన్ల చైర్మన్లు అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెంటాడ స్వరూప్, కాంట్రాక్టర్ కింజరాపు శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సాధు వైకుంఠరావు, కె.ఎల్.ప్రసాద్, ప్రకాష్, రంగాజీ, బేగ్, వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజనాభివృద్ధికి పెద్దపీట


మాట్లాడుతున్న గూడ ఎండయ్య

మెళియాపుట్టి: గిరిజనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని మెళియాపుట్టి జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య అన్నారు. దీనికి మన్యం జిల్లాలో గిరిజన యూనివర్సిటీకి సీఎం జగన్ శంకుస్థాపన చేయడమే నిదర్శనమన్నారు. రామచంద్రాపురం గ్రామంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. గిరిజనుల ఉన్నతి కోసం ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ మాత్రమేనన్నారు. యూనివర్సిటీ ఏర్పాటుతో గిరిజన యువత ఉన్నత చదువుకు ఆస్కారం లభిస్తోందన్నారు. అలాగే మెళియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నట్లు తెలియజేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

### విద్యా సామగ్రి పంపిణీ


విద్యా సామగ్రి అందజేస్తున్న దృశ్యం

సారవకోట: చీడిపూడి ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు సూర్యనారాయణ, శ్రీనివాసరావు, రాజులు సుమారు రూ. 18 వేల విలువైన విద్యా సామగ్రిని విద్యార్థులకు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాటోజు శ్రీనివాసరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు నిక్కు కృష్ణారావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గేదెల క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 87 మంది ఎంపిక


విద్యార్థులతో బోధన సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలోని శ్రీశివానీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో శుక్రవారం చెన్నైకు చెందిన మిస్టుబా కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, ఇంటర్వ్యూల్లో ప్రతిభ కనబరిచిన 87 మంది ఇంజినీరింగ్ చివరి ఏడాది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి రూ.2.30 లక్షల వార్షిక ప్యాకేజీ, వసతి కల్పనలతో కూడిన హామీపత్రాలను కంపెనీ ప్రతినిధులు అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ జి.టి.చంద్రశేఖర్, ప్లేస్‌మెంట్ అధికారి బి.ప్రసాద్ పర్యవేక్షించారు.

## బోరుకు మరమ్మతులు


బోరు వద్ద నీటిని పట్టుకుంటున్న స్థానికులు

సాక్షి ఎఫెక్ట్

సారవకోట: మండల కేంద్రంలోని కర్ణం వీధిలో మరమ్మతుకు గురైన బోరును శుక్రవారం బాగు చేశారు. మరమ్మతుకు గురైన బోరు శీర్షికతో 'సాక్షి'లో వచ్చిన వార్తకు అధికారులు స్పందించి బాగు చేయడంతో సమస్య పరిష్కారమైంది.